క్లుప్తంగా

బీబీనగర్ సబ్ రిజిస్ట్రార్ బదిలీ

బీబీనగర్: సబ్ రిజిస్ట్రార్ సతీష్ శనివారం రంగారెడ్డి జిల్లాకు పదోన్నతిపై బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పాషా విధులు నిర్వహిస్తున్నారు.

28న స్పాట్ అడ్మిషన్లు

భువనగిరి: భువనగిరిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఈ నెల 28న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీరాం శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఉదయం 11 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని తెలిపారు.

రాజాపేట గురుకుల కళాశాలలో

రాజాపేట: రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నర్సింహాచారి శనివారం తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీలో పరిమిత సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని, ఎస్సీ, బీసీ, జనరల్ విద్యార్థులు 28న దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ముగిసిన దశ మహా విద్యాదేవతల ప్రతిష్ఠ



కుంభాభిషేకం నిర్వహిస్తున్న సిద్ధగురు రమణానంద మహర్షి

భువనగిరి: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో ఉన్న రమణేశ్వరంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఈ నెల 18న ప్రారంభమైన దశమహా విద్యా దేవతల ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం ముగిసింది. చివరి రోజు సిద్ధగురు రమణానంద మహర్షి దేవతామూర్తులకు అభిషేకం, ప్రాణ ప్రతిష్ఠ, కళాన్యాసం, బలిప్రదానం, కుంభాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జ్యోతిర్మయి, శివపుత్రిక శివాని, బలరాంరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

భువనగిరి: (వలిగొండ) రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆయన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, పంచాయతీ రాజ్, వ్యవసాయశాఖ అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి, కార్యదర్శి వాహీద్ , సర్పంచులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి , గుర్రం లక్ష్మారెడ్డి, జనార్దన్‌రెడ్డి, సత్తిరెడ్డి, ఎమ్మె లింగస్వామి, సతీష్, వెంకటేశం పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

సంస్థాన్ నారాయణపురం: కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సంస్థాన్ నారాయణపురంలో నిర్వహించిన సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. మారయ్య, వెంకటేశం, చంద్రమ్మ, మాదేవి, అండాలు, లింగస్వామి, అరుణ, అమృత, ఆంజనేయులు పాల్గొన్నారు.

'బీసీలను మోసం చేసిన బీఆర్ఎస్'

భూదాన్‌పోచంపల్లి: ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ ఆరోపించారు. శనివారం ఆయన భూదాన్‌పోచంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యత ఇవ్వని పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఆర్థిక చేయూత

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన బత్తుల ప్రకాష్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులను స్థానిక జెడ్పీహెచ్ఎస్ 2002–03బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు శనివారం పరామర్శించారు. కుటుంబానికి అండగా నిలిచేందుకు ఇద్దరు చిన్నారుల పేరిట రూ.లక్షా 10వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన బాండ్‌ను వారికి అందించారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన తాటి నరేందర్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యఖర్చుల నిమిత్తం సమిష్టి సేవా ఫౌండేషన్ సేకరించిన రూ.33,700లను శనివారం కుటుంబసభ్యులకు అందించినట్లు సంస్థ ఆర్గనైజర్ నాగరాజు తెలిపారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని మొరిపిరాలలో విద్యా కమిటీ మాజీ చైర్మన్ నల్ల కృష్ణస్వామి వర్ధంతి సందర్భంగా ఎన్‌కేఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు శనివారం భోజన ప్లేట్లు పంపిణీ చేశారు. అనంతరం కృష్ణస్వామి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యాస పద్మారెడ్డి, ఫౌండేషన్ డైరెక్టర్లు నల్ల గేహల, గౌతమ్, కల్పన, నర్సయ్య, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



భువనగిరిలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి



చౌటుప్పల్‌లో మొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

- గ్రామగ్రామాన కోటి వృక్షార్చన
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

భువనగిరి: హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని అర్బన్‌కాలనీకి వెళ్లే రోడ్డులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

బీబీనగర్: భువనగిరి నియోజకవర్గంలోని గ్రామాలను సశ్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి తెలిపారు. బీబీనగర్ మండలంలోని అన్నంపట్ల గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, సర్పంచ్ వసుమతి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి (వలిగొండ): వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఎంపీపీ నూతి రమేష్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ఎంపీడీఓ గీతారెడ్డి, ఏపీఓ పరుశరాం, డాక్టర్ జ్యోతి, ఏఓ అంజనీదేవి, లింగస్వామి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి కోరారు. శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో మొక్కలు నాటారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, దేవరాయ కుమార్, కోఆప్షన్ సభ్యురాలు నుస్రత్‌షరీఫ్, మేనేజర్ శ్రీనివాసస్వామి, ఏఈ శ్రీరాములు, రాజేశ్, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని దేశ్‌ముఖిలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, జిల్లా చేనేత జౌళిశాఖ ఏడీ, మండల ప్రత్యేకాధికారి విద్యాసాగర్, తహసీల్దార్ వీరబాయి, ఎంపీడీఓ బాలశంకర్, సర్పంచ్ స్వప్న నరేశ్, ఎంపీటీసీ జంగయ్య పాల్గొన్నారు.

మోత్కూరు: హరితహారంలో భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి కోరారు. శనివారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని నార్కట్‌పల్లి రోడ్డుకు ఇరువైపులా, రాజన్నగూడెం వద్ద గల రాఘవేంద్ర వెంచర్‌లో మొక్కలు నాటరు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కమిషనర్ శ్రీకాంత్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ కోరారు. మెగా ప్లాంటేషన్‌లో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం ఒక్కరోజే 9వేల మొక్కలు నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ బాలకృష్ణ, వైస్‌చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్ గౌళికార్ అరుణ, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మేనేజర్ నరేష్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలేరురూరల్: ఆలేరు పట్టణ కేంద్రంలోని ఓ వెంచర్‌లో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కమిషనర్ చక్రపాణి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మొరిగాడి మాధవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆలేరురూరల్: ఆలేరు మండలంలోని 14 గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో శనివారం 750 మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎంపీఓ ఎండీ సలీం, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల వ్యాప్తంగా శనివారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిమల్కాపురంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు వీరమళ్ల భానుమతి మొక్కలు నాటారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం ప్లాంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి 750 మొక్కల చొప్పున నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, ఎస్ఐ నాగరాజు, ఎంపీడీఓ యాదగిరి, ఉప సర్పంచ్ నవ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చౌటుప్పల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆర్డీఓ జగన్నాథరావు కోరారు. తెలంగాణకు కోటి మొక్కల కార్యక్రమంలో భాగంగా శనివారం చౌటుప్పల్ మండల పరిధిలోని దండుమల్కాపురంలో ఆయన మొక్క నాటి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, డీఎల్పీఓ సాధన, సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కృష్ణ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ కోరారు. శనివారం యాదగిరిగుట్ట మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో వారు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ రాములు తదితరులున్నారు.

మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలి

చౌటుప్పల్: మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్‌లో ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీఓ జగన్నాథరావు, కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి, ప్రత్యేక అధికారి మాన్యానాయక్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు: కోటి వృక్షార్చన అందరి బాధ్యత అని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. శనివారం అడ్డగూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, సర్పంచ్ పరమేష్‌లతో కలిసి ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కృష్ణయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, ఫారెస్ట్ స్పెషల్ ఆఫీసర్ మంజుల సత్యంగౌడ్, సత్తయ్య, నర్సయ్య, మల్లేష్, కనకయ్య పాల్గొన్నారు.

రాజాపేట: మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం తెలంగాణకు కోటి మొక్కల హారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, సర్పంచులు, ఎంపీపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

రామన్నపేట: మొక్కలు నాటి తెలంగాణను హరితమయం చేయాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం అన్నారు. శనివారం రామన్నపేట మండలంలోని కక్కిరేణిలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

గుండాల: గుండాల మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం హరితహారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల పరిషత్ వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ చిందం వరలక్ష్మి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: మోత్కూరు మండలంలోని పాడిచేడు గ్రామంలో శనివారం ఎంపీపీ కల్పన మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ పేలపూడి మధు, జిల్లా ప్రత్యేక అధికారి బి.యాదయ్య, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, ఎంపీటీసీ దీటి సంధ్యారాణి, ఉప సర్పంచ్ కొప్పె వెంకటేశం, ఎంపీఓ రవూఫ్‌అలీ, ఏఎస్ఐ ఎల్లయ్య పాల్గొన్నారు.



పోచంపల్లిలో మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి



యాదగిరిగుట్ట: మొక్క నాటి నీరు పోస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుధాహేమేందర్‌గౌడ్



సంస్థాన్ నారాయణపురం: గుడిమల్కాపురంలో మొక్క నాటుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలు



రామన్నపేట: మొక్క నాటుతున్న ఎంపీపీ జ్యోతి, అధికారులు

పాత మార్కెట్ కమిటీ కార్యాలయ స్థల పరిశీలన



కార్యాలయ స్థలాన్ని పరిశీలిస్తున్న మల్లేశం

భువనగిరి: భువనగిరి పట్టణంలోని పాత మార్కెట్ కమిటీ కార్యాలయ స్థలాన్ని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ వరంగల్ మల్లేశం శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాత భవనం స్థానంలో నూతన భవన నిర్మాణం, వ్యాపార సముదాయ భవన నిర్మాణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గంజ్ మార్కెట్ యార్డు స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, మార్కెట్ కమిటీ కార్యదర్శి అంజిరావు, సిబ్బంది ఉన్నారు.

రెండో ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



సంఘీభావం తెలుపుతున్న మహ్మద్ అతహార్

భువనగిరిటౌన్: రెండవ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహార్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద 22 రోజులుగా సమ్మె చేస్తున్న రెండో ఏఎన్ఎంలకు శనివారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. వీరి స్థానంలో కొత్త వారిని నియమించేందుకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి వీరిని కూడా వారితో పాటు పరీక్ష రాయమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రెండో ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమం లో పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయి నివాస్, మైనారిటీ అధ్యక్షుడు వాహేద్, లతీఫ్, నేహాల్, అసద్, వసీమ్, ఉబైద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రాజాపేట: మండల కేంద్రానికి చెందిన బిర్రు శ్యాంసుందర్ కుమారుడు ధనుష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రు లమాని, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్‌లు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు చిరందాసు ధనుంజయ, ఉపాధ్యక్షుడు గడ్డం వెంకటేశం, వెంకటేశంలు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా పద్మశాలీ సంఘం నాయకులు శ్రవణ్, సిద్దిరాములు, పాండు, భాస్కర్‌లు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఘనంగా బొడ్రాయి, హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ



బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి: భువనగిరి పట్టణంలోని హుస్నేబాద్ సమీపంలో బీఎన్ తిమ్మాపురం గ్రామ పునర్నిర్మాణ ప్రదేశంలో శనివారం బొడ్రాయి, హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. గ్రామ పునర్నిర్మాణ ప్రదేశంలో వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లత, ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. కాగా.. ఈ కార్యక్రమాలకు జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి, పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు.

ప్రజల ఏకాభిప్రాయం ప్రకారంగానే రోడ్డు విస్తరణ



రోడ్డు విస్తరణపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్: ప్రజల ఏకాభిప్రాయం ప్రకారంగానే చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్నకొండూర్ రోడ్డును విస్తరణ చేస్తామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చిన్నకొండూర్ చౌరస్తాలో చేపట్టిన మరమ్మతు పనులను శనివారం ఆయన పరిశీలించారు. మరమ్మతులు, విస్తరణ విషయాలను ఆర్‌అండ్‌బీ డీఈ షహనాజ్‌తో చర్చించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో చేపట్టిన వంద పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు ఆలె నాగరాజు, బొడిగె బాలకృష్ణ, తాడూరి పరమేష్, గ్రంథాలయ, రామాలయ కమిటీ చైర్మన్‌లు ఊడుగు మల్లేష్, దేవరపల్లి గోవర్థన్‌రెడ్డి, నాయకులు వీసం చంద్రారెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఊడుగు రమేష్, గంగరాములు, చెవగోని వెంకటేశం, తదితరులు ఉన్నారు.

పథకాల పేరుతో మభ్యపెడుతున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న గుండు వెంకటనర్సు

మోత్కూరు: ప్రభుత్వం చేనేత సహకార వ్యవస్థను నిర్వీర్యం చేసి, పథకాల పేరుతో కార్మికులను మభ్యపెడుతోందని చేనేత కార్మిక సహకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆరోపించారు. శనివారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. చేనేత మిత్ర, చేనేతకు చేయూత పథకాలను ప్రవేశ పెట్టామని చెబుతున్న ప్రభుత్వం ఆ పథకాల ద్వారా కార్మికులకు రావాల్సిన డబ్బులను జనవరి నుంచి ఇప్పటి వరకు ఖాతాల్లో జమ చేయలేదన్నారు. కొత్తగా మగ్గం కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి నెలకు రూ.2 వేలు, అనుబంధ కార్మికులకు రూ.వేయి మొత్తం రూ.3 వేలు వారి ఖాతాల్లో జమ చేస్తామని హామీలు ఇస్తున్నారని, గత హామీలను సరిగా అమలు చేయలేని ప్రభుత్వం ఎన్నికల ముందు కొత్త హామీలతో ప్రలోభ పెడుతుందన్నారు. మాస్టర్ వీవర్స్‌పై ఆధారపడిన చేనేత కార్మికులు సరైన మార్కెట్ సౌకర్యం లేక పూటగడవని పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నారన్నారు. చేనేత వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, శ్రీను ఉన్నారు.

కళావేదిక పనులు ప్రారంభం

చౌటుప్పల్: మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో కళావేదిక నిర్మాణ పనులకు శనివారం దాత పొట్టబత్తిని ఉపేందర్ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ, మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ కైరంకొండ అశోక్, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రైమరీ ఎస్ఎంసీ చైర్మన్ రఘురాం పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన దయ్యాల మమత, బేబీ, పూజితలకు కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్ శనివారం స్థానికంగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మొగిలిపాక రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

బీర్ల అయిలయ్య గెలవాలని పాదయాత్ర

ఆత్మకూరు(ఎం): ఆలేరు ఎమ్మెల్యేగా బీర్ల అయిలయ్య గెలవాలని కోరుతూ ఆత్మకూరు మండలంలోని లింగరాజుపల్లికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఈ బృందం వేములకొండకు చేరుకుని శ్రీమత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అక్కడి నుంచి శనివారం యాదగిరిగుట్టకు చేరుకుని శ్రీలక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బృందంలో మెట్టు సంతోష్‌రెడ్డి, అంబోజు వెంకన్న, ఉపేందర్, ఇంజమూరి సాయికృష్ణ, ఇర్రి సురేష్, అంబోజు నవీన్, బొంగు ప్రశాంత్, మేకల మహేష్‌రెడ్డి, కావటి మధు, ఎర్ర మనీష్, కావటి మహేందర్, కన్నెబోయిన దిలీప్ ఉన్నారు. వీరికి మండల కేంద్రంలో ఎంపీపీ తండ మంగమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ఘనంగా స్వాగతం పలికారు.

'తెలుగు భాషా శతకం' కరపత్రాల ఆవిష్కరణ

మోత్కూరు: మెరుగు మల్లేశం రచించిన తెలుగు భాషా శతకం పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం మోత్కూరులో ప్రజా భారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈసందర్భంగా సభ ఆహ్వాన కరపత్రాలను శనివారం మోత్కూరులో ఆవిష్కరించారు. సభకు ముఖ్య అతిథిగా సుద్దాల అశోక్ తేజ, విశిష్ట అతిథిగా డాక్టర్ విఠలాచార్యులు హాజరు కానున్నట్లు ప్రజా భారతి అధ్యక్ష, కార్యదర్శులు దేవినేని అరవిందరాయుడు, గుమిడెల్లి వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో ప్రజా భారతి ప్రతినిధులు వెంకటేశ్వర్లు, బయ్యని వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, మనోహరాచారి, గౌరవ సలహాదారు ఎస్ఎస్ చారి, మెరుగు మల్లేషం, మర్రి జయశ్రీ, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి భవన నిర్మాణానికి అదనపు నిధులు

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



ఆస్పత్రి భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట: రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవనాల నిర్మాణానికి ప్రస్తుతం మంజూరైన రూ 5.75కోట్లకు తోడు అదనంగా మరికొన్ని నిధులు మంజూరు చేయించనున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. శనివారం ఆస్పత్రి ఆవరణలో నూతన బ్లాక్(భవనాల) నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. భవనాల నిర్మాణానికి డిజైన్ రూపకల్పన జరుగుతుందని, టెండర్‌ల ప్రక్రియ పూర్తికాగానే నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. రూ.2.30కోట్లతో సీసీరోడ్లు, రూ.8.50 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. పెద్దఎత్తున నిధులు మంజూరు చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడాలని కోరారు. అనంతరం పాముకాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొండ మల్లేశంను పరామర్శించి రూ. 25వేల ఆర్థిక సాయం అందించారు. ఆకస్మికంగా మృతిచెందిన పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఎస్ఏ రహీం తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయుడు షేక్‌జాని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బందెల రాములు, నీల దయాకర్, రామిని రమేష్, బొడ్డు అల్లయ్య, బద్దుల రమేష్, ఆముద లక్ష్మణ్, మీర్జా ఇనాయతుల్లాబేగ్, బాలగోని శివ, రాము, ఎండీ అన్వర్, మన్సూర్‌అలీ పాల్గొన్నారు.

ఘనంగా కంఠమహేశ్వరస్వామి బోనాలు



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని దంతూర్ గ్రామంలో శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ప్రదర్శనగా వెళ్లి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి, గౌడ సంఘం అధ్యక్షుడు సిద్దగోని అంజయ్యగౌడ్, ఉపాధ్యక్షులు ఉడుతల బాలరాజు, పందుల సత్తయ్య, అంజయ్య, మల్లయ్య, బాలకిషన్, సైదులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

→ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి: సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల రెగ్యులరైజ్ నిర్ణయం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు శనివారం భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

→ సుద్దాలలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

గుండాల: మండలంలోని సుద్దాల గ్రామంలో సర్పంచ్ గూడ ఉపేంద్రరవీందర్ గౌడ్ సొంత నిధులతో నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయంలో శనివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తిని రవి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

→ 'గృహలక్ష్మి'కి ఎంపిక చేయాలి

గుండాల: గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న అర్హులందరినీ ఎంపిక చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. శనివారం ఆయన గుండాలలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో సత్యనారాయణ, ఖలీల్, బాలయ్య పాల్గొన్నారు.

→ వృద్ధులకు చేతికర్రల పంపిణీ

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలంలోని మహబూబ్‌పేట గ్రామంలో శనివారం ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలా దేవి 60 మంది వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశం, సర్పంచ్ ఆరె స్వరూప, ఉపసర్పంచ్ పల్లెపాటి ప్రభాకర్ పాల్గొన్నారు.

→ ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 48 మంది ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు. తహసీల్దార్ ఆడెపు అండాలు, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ పాండు ఓటరు నమోదును పరిశీలించారు.

→ విజయోత్సవ ర్యాలీ

ఆలేరురూరల్: చంద్రయాన్– 3 విజయవంతమైన సందర్భంగా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో శనివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బైరీ మహేందర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భారత్‌ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

→ బీఆర్ఎస్‌లో చేరికలు

భువనగిరి: మండలంలోని తాజ్‌పూర్ గ్రామ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్, సర్పంచ్ బొమ్మారపు సురేష్ ఆధ్వర్యంలో సుమారు 100 ముస్లిం మైనార్టీలు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేశారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు కేశవపట్నం రమేష్, సామల వెంకటేష్, పల్లేపాటి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

→ మచ్చ చంద్రమౌళిగౌడ్‌కు నివాళి

బొమ్మలరామారం: మండలంలోని చీకటిమామిడిలో శనివారం ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మచ్చ చంద్రమౌళిగౌడ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ వసంత, బల్‌రామ్ గౌడ్, మల్లాగౌడ్, శ్రీదేవి, చంద్రమౌళి, బల్‌రామ్ పాల్గొన్నారు.